## క్లుప్తంగా

### శ్రీరామదూత చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అరుణ, రామదూత చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**హుజూర్‌నగర్ (చింతలపాలెం) :** శ్రీరామదూత చారిటబుల్ ట్రస్ట్ (హైదరాబాద్) సామాజిక సేవలు అభినందనీయమని సర్పంచ్ గడ్డం అరుణ అన్నారు. శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ వారు పంపిన చీరలను మంగళవారం చింతలపాలెం మండలంలోని తమ్మారంలో పేదలకు ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమణానంద దీక్షితులు, మంజులమ్మ, పవిత్రమ్మ, శ్రీదేవి, పెద్దిరెడ్డి, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### 29న మండల సర్వసభ్య సమావేశం

**మఠంపల్లి :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 29న ఉదయం 11 గంటలకు ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జానకిరాములు మంగళవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలన్నారు.

### టీటీడీ బోర్డు సభ్యుడు రాంరెడ్డికి సన్మానం

**హుజూర్‌నగర్ :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు సాముల రాంరెడ్డిని మంగళవారం హుజూర్‌నగర్‌లో తెలంగాణ తొలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ముత్తినేని వెంకటేశ్వరరావు, పి.సత్యం, పి.వెంకటేశ్వరరావు, కె.గోపాల్, వి.వెంకటేశ్వరరావు, పి.నాగేందర్, కె.శేషగిరి, కె.నందయ్య, డి.సత్యనారాయణ, గౌరీశంకర్ తదితరులు ఉన్నారు.

### యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీగా నాగార్జున



నియామకపత్రం అందజేస్తున్న ఎంపీ

**హుజూర్‌నగర్‌రూరల్ :** యూత్ కాంగ్రెస్ హుజూర్‌నగర్ మండల జనరల్ సెక్రటరీగా పడిగ నాగార్జున నియమితులయ్యారు. ఈమేరకు ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాగార్జునకు నియామకపత్రం అందజేసినట్లు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు క్కుడపు మహేష్ మంగళవారం విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### క్రైస్తవులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి

**కోదాడ :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో క్రైస్తవులకు అన్ని పార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు కోరారు. మంగళవారం కోదాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికార పార్టీ ఒక్క స్థానం కూడా క్రైస్తవులకు కేటాయించలేదని, కనీసం ఎమ్మెల్సీ స్థానమైన కేటాయించాలని కోరారు. నాలుగు కార్పొరేషన్లకు నామినేటెడ్ చైర్మన్ పదవులను ఇవ్వాలని కోరారు. రేఖల భద్రాద్రి, శామ్యూల్, మణి, డేవిడ్, ఆనందమయ్య, సుదర్శన్, శ్రావణ్‌కుమార్, అబ్రహాం, యోషయ్య, మోజెస్, శామ్యూల్‌సన్, రూఫస్‌నాయక్, జోసఫ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

### పేదలను ఆదుకోవడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

**హుజూర్‌నగర్ :** ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని క్లబ్ జిల్లా చైర్మన్ ఎస్.నాగయ్య, పొంచర్ల అధ్యక్షుడు పి.కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, క్లబ్ ప్రధాన కార్యదర్శి కోల నాగేశ్వరరావు, డాక్టర్లు కరుణ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, రవికుమార్, ప్రభావతి, నాగేందర్ రావు, వెంకటేశ్వరరావు, పద్మ, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు

**మునగాల :** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించాలని, అర్హత కలిగిన ఆశా వర్కర్లను సెకండ్ ఏఎన్‌ఎంలుగా గుర్తించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల పీఆర్సీని తక్షణమే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు వాణి, ఆశా వర్కర్లు సైదమ్మ, లక్ష్మీ, వనజ, రమణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు సొంపంగు జానయ్య పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం యువతకు స్ఫూర్తి

**కోదాడ :** తెలంగాణ ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి మాటాడారు. బానిసత్వం, వెట్టి చాకిరీ నుంచి ప్రజలను విముక్తి చేయడానికి ఆమె చేసిన పోరాటం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో సట్టు నాగేశ్వరరావు, తిరుమలగిరి రాధాకృష్ణ, ఈదుల కృష్ణయ్య, కొమరగిరి గోపాలకృష్ణ, వెంపటి మధు, చందు నాగేశ్వరరావు, డాక్టర్ బ్రహ్మం, వీరభద్రాచారి, గోపాల్, కృష్ణయ్య, స్వామి పాల్గొన్నారు.



కోదాడ : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



నేరేడుచర్ల : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి**

**మఠంపల్లి :** జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి సైదులు కోరారు. మంగళవారం మండలంలోని పెదవీడులో సర్పంచ్ సయ్యద్ భీభీకుతుబ్ అధ్యక్షతన చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోఎంపీటీసీ వెంకటరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌కుతుబ్, కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, బిల్ కలెక్టర్ నాగేష్, సోమశేఖర్, సతీష్, బ్రహ్మం, గురువయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

**రజకులకు ఐదు స్థానాల్లో అవకాశమివ్వాలి**

**హుజూర్‌నగర్‌రూరల్ :** రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రజకులకు 5 అసెంబ్లీ స్థానాల్లో అవకాశం కల్పించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోటార యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎంపీపీ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాముల శివారెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు పెద్దారపు భవానిశంకర్, నారాయణ, వెంకటనారాయణ, దీప, గోవిందరావు, నర్సింహచారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వేర్వేరుగా చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు డి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్, గోవిందరావు, నర్సింహచారి బీజేపీ నాయకులు వేముల శేఖర్‌రెడ్డి, ఎం.చంద్రారెడ్డి, రామారాజు తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం**

**మునగాల :** వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని తెలంగాణ రజక సంఘం జిల్లా నాయకుడు సీహెచ్.సీతారామ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్‌లో చాకలి ఐలమ్మ 124వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం వినోద్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాసర్ల రాజేష్, డీవైఎఫ్ఐ నాయకులు శ్యామ్‌సుందర్‌రెడ్డి, బద్రి, ఎల్లయ్య, శ్రీకాంత్, రజక సంఘం నాయకులు మంగయ్య, సతీష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

**ఐలమ్మ ఉద్యమస్ఫూర్తితో ముందుకెళ్లాలి**

**నేరేడుచర్ల :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీరనారీ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని బీఆర్‌ఎస్ పట్టణ ఎన్నికల ఇన్‌చార్జ్ కొణతం సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలిలో చాలకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబుతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ చైర్మన్ మార్కెండేయ, వీరయ్య, సైదులు, రమేష్‌బాబు, తదితరులు ఉన్నారు.

**కోదాడరూరల్ :** మండల పరిధిలోని గణపవరంలో గల శ్రీవరవర రంగనాయకస్వామి గ్రంథాలయంలో మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉన్నారు.



మునగాల : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు



హుజూర్‌నగర్‌రూరల్ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



మఠంపల్లి : పెదవీడు గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

## 28 నుంచి 'మధ్యాహ్న' కార్మికుల సమ్మె

**కోదాడ :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీ నుంచి నిర్వహించబోయే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. మంగళవారం కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్‌కు మధ్యాహ్న భోజన కార్మికులతో కలసి సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రస్తుత వేతనంపై రూ.2 వేలు అదనంగా ఇస్తామని 2022 మార్చి 15న సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన చేస్తూ ప్రకటించారని, కానీ అది నేటికీ అమలు కాలేదన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి వంట చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తిరుపతమ్మ, నాగలక్ష్మి, సుజాత, కుసుమ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**మేళ్లచెరువు :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు పెంచిన వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 28 నుంచి వారు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అచ్యుతరావు, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి : ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

**సమ్మె నోటీస్ అందజేత**

**మఠంపల్లి :** మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు సీఎం ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంతో పాటు సమ్మె నోటీసును ఎంఈఓకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసమియా, మధ్యాహ్న భోజన ఏజెన్సీ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ధనమ్మ, శాంత, శ్రీలత, మంగమ్మ, లచ్చీరాం, గోవిందమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

**హుజూర్‌నగర్ :** పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ సన, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీ ఆవరణలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒక రోజు డ్రై డే పాటించి నీటి తొట్లు, డ్రమ్ములు, ఓవర్ హెడ్ ట్యాంకులను కడిగి ఆరబెట్టాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సీహెచ్‌ఓ పద్మ, వైద్య సిబ్బంది నూర్జహాన్ బేగం, రమేష్, మున్సిపల్ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు



హుజూర్‌నగర్‌రూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, తదితరులు

**విజయవంతంగా నిర్వహించాలి**

**మఠంపల్లి :** స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ జానకిరాములు కోరారు. మంగళవారం మండలంలోని కొత్తదొనబండతండా, కాల్వపల్లితండా, కామంచికుంటతండా, పెదవీడు, చౌటపల్లి తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, సర్పంచ్‌లు విజయాబాలానాయక్, సుజాతాసక్రునాయక్, సునీతాలాలూనాయక్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**హుజూర్‌నగర్‌రూరల్ :** ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వేపల సింగారం సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి సూచించారు. స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలోని వీధులను శుభ్రపరిచారు. తదనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నె సావిత్రి, కార్యదర్శి పెండెం నాగమణి, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**'స్వచ్ఛతా హీ సేవా'లో భాగస్వాములు కావాలి**

**నేరేడుచర్ల :** చెత్త రహిత దేశం కోసం చేపడుతున్న స్వచ్ఛా హీ సేవా కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటప్పయ్య, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ శివకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల :** పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొక్కిరేణి ఎంపీటీసీ ఎర్రం శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మండల పశువైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు గొల్లపూడి శ్రీనివాస్, సతీష్, నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళకు రక్తదానం

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళకు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో జన చైతన్య ట్రస్ట్ నిర్వాహకులను సంప్రదించారు. దీంతో మంగళవారం వారు మున్సిపల్ బిల్ కలెక్టర్ నిమ్మల మల్లేష్‌తో మాట్లాడి రక్తదానం చేయించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు వంశీ, సాయి, శివశంకర్ పాల్గొన్నారు. స్వయంభువుగా వెలిసిన స్థలాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. యర్రవరంపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని భక్తులు తిప్పికొడతారని పేర్కొన్నారు.

### వెంకన్న మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

**కోదాడరూరల్ :** మండల పరిధిలోని దోరకుంటకు చెందిన వేమ వెంకన్న (32) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి మంగళవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో గద్దల వెంకటేశ్వర్లు, పత్తిపాక వెంకటేశ్వర్లు, పాలకి సురేష్, రామకృష్ణా, నాగేంద్రబాబు, జబ్బార్‌సాహెబ్, హనుమంతరావు ఉన్నారు.

### పిడుగుపాటుతో ఏడు మేకలు మృతి

**కోదాడరూరల్:** పట్టణ పరిధిలోని రామిరెడ్డిపాలెం శివారులో మంగళవారం ఉదయం పిడుగుపాటుతో ఏడు మేకలు మృతిచెందాయి. వివరాలు.. అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన జడిగల రంగయ్య తనకున్న 20 మేకలను గ్రామ శివారులోని కోదాడ పెద్ద చెరువు వైపునకు మేత కోసం తోలుకెళ్లాడు. ఆ సమయంలో భారీ వర్షం కురుస్తుండటంతో కొన్ని మేకలు పక్కనే రామిరెడ్డిపాలెం శివారులోని ఓ చెట్టు కిందకు వెళ్లాయి. అక్కడ భారీ శబ్దంతో పిడుగు పడగా చెట్టు కింద ఉన్న మేకల్లో ఏడు మృతిచెందాయి. మరో మూడు మేకలు గాయపడ్డాయి. మృతిచెందిన మేకలు విలువ దాదాపు రూ.లక్షకు పైగా ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

### ఉపాధ్యాయ బదిలీ కొనసాగించాలి

**కోదాడరూరల్ :** జిల్లాలో నిలిచిపోయిన ఉపాధ్యాయ బదిలీలను కొనసాగించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.భిక్షం కోరారు. మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని, జూలై నుండి అమలు కావాల్సిన పీఆర్సీ, ఐఆర్‌ను, మూడు డీఏలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో స్కావెంజర్‌ను నియమించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిలర్ రాపర్తి రామనర్సయ్య, మండల అధ్యక్షుడు బడుగుల సైదులు, వెంకటేశ్వర్లు, సుధాకర్ ఉన్నారు.

### ఎర్రవరం పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది

**హుజూర్‌నగర్ :** ఎర్రవరం మహా పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని ప్రముఖ వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎర్రవరం వెళ్లి వస్తున్న ఆయన హుజూర్‌నగర్‌లో ఆగి విలేకరులతో మాట్లాడారు. ఎర్రవరంపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని భక్తులు తిప్పికొడతారని పేర్కొన్నారు.

## బేతవోలును ఆదర్శంగా మారుస్తా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**చిలుకూరు :** మండలంలోని బేతవోలు గ్రామాన్ని ఆదర్శంగా మారుస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం బేతవోలు గ్రామంలో కోటి రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపిస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, ఎంపీటీసీలు ధనమూర్తి, సైదాబాబు, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ బాషం సైదులు, అక్కినపల్లి జానకీరామాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి శ్రీను, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చిలుకూరు : బేతవోలులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

## బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- డీఎస్పీ ప్రకాష్

**పాలకవీడు :** సమస్యలపై పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని కోదాడ డీఎస్పీ ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన పాలకవీడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు పరిశీలించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలే ప్రధాన కర్తవ్యంగా పోలీసులు పనిచేయాలన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారిస్తున్నామన్నారు. హుజూర్‌నగర్‌లో నియోజకవర్గంలో 308, కోదాడ నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు ఉండగా కోదాడలో 91, హుజూర్‌నగర్‌లో 86 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎప్పటికప్పుడు నిఘా కొనసాగించాలని పోలీసులకు సూచించారు. ఆయా మండలాల్లోని గ్రామాలకు 10 నిమిషాల్లో పోలీసులు చేరుకునేలా రూట్‌మ్యాప్‌లు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. పెట్రోకార్, బ్లూకోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను ఛేదిస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి ఘటనాస్థలానికి చేరుకోవాలన్నారు. అనంతరం సిబ్బందికి ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఆయన వెంట హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, ఎస్సై లింగయ్య, సిబ్బంది ఉన్నారు.



పాలకవీడు పోలీస్ స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎస్పీ ప్రకాష్

## సైదిరెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**నేరేడుచర్ల :** బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్‌ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు పాకబత్తిని రాజేష్ కోరారు. మంగళవారం బీఆర్‌ఎస్ పట్టణ కార్యాలయంలో జరిగిన యూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సైదిరెడ్డి ఒక్కసారి గెలిచి ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మరోసారి గెలిపిస్తే రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. ముందుగా యూత్ కార్యకర్తలు నేరేడుచర్లలోని ప్రధాన విధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బీఆర్‌ఎస్ పట్టణ ఇన్‌చార్జ్ కొణతం సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మత్స్యశాఖ చైర్మన్ వీరయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మార్కెండేయ, కౌన్సిలర్లు అలక సరితసైదిరెడ్డి, బాణోతు లలిత, వేమూరి నాగవేణి, బాష, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కళావతి, నాయకులు రమేష్‌బాబు, రమాదేవి తదితరులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

## రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వినతి

**గరిడేపల్లి :** మండలంలోని అబ్బిరెడ్డిగూడెం నుంచి గరిడేపల్లి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా మారిందని, తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అబ్బిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఈ రోడ్డు అధ్వానంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందన్నారు. ఈ రోడ్డు విషయం స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అదేవిధంగా గ్రామంలో చేపల చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని, గ్రామం మధ్యలో నుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, దస్తగిరి, రమేష్, చెంబయ్య, హుస్సేన్, సైదమ్మ, మల్లారెడ్డి, తిరుపతయ్య, సందీప్, వెంకచారి, గోపయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న అబ్బిరెడ్డిగూడెం గ్రామస్తులు

## భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



హుజూర్‌నగర్ : వినాయకుడి మండపం వద్ద నిర్వహించిన మహా దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గణనాథులకు మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్




హుజూర్‌నగర్ : అన్నదానం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి



నేరేడుచర్ల : ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ పరమేష్



నడిగూడెం : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ ఏడుకొండలు, పోలీస్ సిబ్బంది



కోదాడరూరల్ : పూజల్లో పాల్గొన్న మైహోం గ్రూప్ వైస్ చైర్మన్ వినోద్‌రావు



హుజూర్‌నగర్‌రూరల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ షేక్ సలీమా